# లింగాల చెరువుకు నీటిని విడుదల

**పులివెందుల రూరల్, నవంబరు 2, ప్రభాతవార్త ః**
చిత్రావతి బ్రాంచ్ కెనాల్ కుడికాలువ నుండి లింగాల చెరువుకు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి నీటిని విడుదల చేశారు. శనివారం చిత్రావతి బ్రాంచ్ కెనాల్ కుడికాలువ వద్ద ప్రత్యేక పూజలు చేసి, స్విచ్ ఆన్ చేసి నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇన్‌ఛార్జి విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



ఆదివారం 03 నవంబర్ 2024


## విజిలెన్స్ అవగాహన కార్యక్రమం

**కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త:**



విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా శనివారం జి.శ్రీనివాసరావు, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మరియు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆహార పదార్థాల కల్తీ జరగకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో మరియు పన్నులు, రుసుములు సక్రమంగా చెల్లించ ప్రభుత్వ ఆదాయ వనరులను పెంచడంలో విద్యార్థులు తమ కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వర్తించాలో దిశానిర్దేశం చేశారు. కడప స్టేట్ గెస్ట్‌హౌస్ నుంచి శ్రీచైతన్య జూ.కాలేజీ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కడప రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

**- తాగునీటి సమస్య పరిష్కారమే ప్రథమ కర్తవ్యం - మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**గాలివీడు, నవంబర్ 2(ప్రభాతవార్త):**
అన్ని వర్గాల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని గరుగుపల్లి పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటి నెలలోనే పింఛన్లను పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా దీపావళి నుంచి మహిళా మూర్తులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను అందివ్వనున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామ పంచాయతీలలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించడానికి తాగునీటి బోర్లను ఎప్పటికప్పుడు వేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడం వల్ల నియోజకవర్గంలోని అన్ని మండలాలు తీవ్రమైన కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని తద్వారా రైతులను ఆదుకుంటామని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం సిమెంట్ రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశారు. పూజారివాండ్లపల్లెలో ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను సావధానంగా విని అక్కడికక్కడ పరిష్కరించారు. అనంతరం టీడీపీ నాయకులు యోగానందరెడ్డి ఇచ్చిన విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మద్‌రియాజ్, సర్పంచ్ పార్థసారథిరెడ్డి, టీడీపీ నాయకులు డాక్టర్ రామచంద్రారెడ్డి, ధర్మారెడ్డి, కుమార్‌రెడ్డి, రామమోహన్‌నాయుడు, ఉదయ్‌కుమార్, నాగేశ్వరరావు, రామమోహన్‌రెడ్డి, వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# 50కిలోల గంజాయి స్వాధీనం

**- నలుగురు అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు,**

**- ఒక సుమో కారు స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**



**రాజంపేట,నవంబర్ 02,ప్రభాత వార్త :**
అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాజంపేట డియస్పీ ఎస్ సుధాకర్ ఆధ్వర్యంలో కోడూరు, ఓబులవారిపల్లె పోలీసులతో జరిపిన దాడుల్లో 50 కేజీల గంజాయి, ఒక సుమో కారుతో పాటు నలుగురు అంతర్రాష్ట్ర ముద్దాయిలు గత రెండు రోజుల క్రితం పట్టుబడ్డారు. ఈ విషయమై శనివారం రాయచోటి ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైల్వే కోడూరు సీఐలు వెంకటేశ్వర్లు, హేమసుందర్ రావులతో పాటు రూరల్ ఎస్ఐలు బివి రమణ, మహేష్ నాయుడు, ఓబులవారిపల్లె తాహశీల్దార్ బి శ్రీదర్‌రావులు పోలీస్ సిబ్బందితో కలసి గంజాయి రవాణాపై వచ్చిన సమాచారం మేరకు కడప చెన్నై ప్రధన రహదారి మంగంపేట చెన్నకేశవ గుడి సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సమయంలో మంగళంపల్లి దారి గుండా నలుగురు వ్యక్తులు ఒక సుమో కారులో ముగ్గురు మగవారు, ఒక మహిళ కలసి తిరుపతికి తరళిస్తున్న రూ.10లక్షలు విలువ చేసే 50 కిలోల గంజాయిని కారు, సుమోను నలుగురు అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేయడం జరిగింది. వీరు కల్లపల్లె నాగేంద్ర, పుల్లంపేట మండలం రంగంపల్లెకు చెందిన వ్యక్తి సుమో, కారులో 30 కేజీల గంజాయి కే. కుమారి గాంధీనగర్ తిరుపతికి చెందిన బాపురాజన్ శ్రీని కేరళా రాష్ట్రంకు చెందిన వ్యక్తి నుంచి 10కేజీల గంజాయి, శేక్ సలీం భాషా కాకతోపు వీధి, పలమనేరు మండలం చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి 10కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు వీరిలో నాగేంద్రపై నాలుగు ఎర్రచందనం కేసులు, 4గంజాయి కేసులు ఉండగా, బాపురాజన్ శ్రీనిపై 2గంజాయి కేసులు, సలీంబాషాపై 6గంజాయి కేసులు ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రూ.10లక్షల విలువ చేసే 50కేజీల గంజాయిని, సుమో, కారును స్వాధీనం చేసుకొని వారిపై ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి అమ్మినా, కొన్నా దాచి ఉంచినా, అక్రమ రవాణా చేసినా వారిని అందుకు సహకరించిన వారిపైన కూడా నాన్ బైలబుల్ కేసులు నమోదు చేసి హిస్టరీ షీట్‌లు తెరుస్తామన్నారు. పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అలాంటి వ్యక్తులపై ప్రజలకు అనుమానం కలిగితే సమాచారం ఇవ్వాలని ఇలాంటి సమాచారాన్ని కూడా గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. ఓబులవారిపల్లె ఎస్ఐ వీరి అరెస్టు కోసం గాయాలపాలై వారిని వదలకుండా పట్టుకున్నందుకు ఎస్పీ ఎస్ఐను ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్‌పై అవిశ్వాసం టిడిపికి అసాధ్యం

**ప్రొద్దుటూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు మున్సిపల్ పాలక మండలిపై అవిశ్వాసం పెట్టి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మరియు వైస్‌చైర్మెన్‌ల పదవులను టిడిపి కైవసం చేసుకుంటుందన్న ప్రచారంలో వాస్తవం లేదని అది టిడిపికి అసాధ్యమని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తేల్చి చెప్పారు. శనివారం తన నివాసంలో 22మంది వైసిపి కౌన్సిలర్లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంధబ్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మీడియాలో ప్రచారం అవుతున్న మున్సిపల్ పాలకమండలిపై అవిశ్వాసం పెట్టేందుకు టిడిపికి అవకాశం ఉందని 50% మరియు ఒక సభ్యుడు ఉంటే టిడిపికి కైవసం అవుతుందన్న ప్రచారంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రజలు మున్సిపల్ కౌన్సిల్ అవిశ్వాసం అంశాలపై అనుకోవడంతో తప్పులేదు కానీ, మున్సిపల్ చట్టాలపై అవగాహణ కలిగిన తెలిసి మీడియా అసత్య కథనాలు ప్రచారం చేయడం దుష్పరిణామం అన్నారు. 2008 డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటు అనంతరం ఇలాంటి చర్యలు ఉండకూడదన్న సదుద్దేశంతో జీఓ ఎంఎస్ నెంబర్ 835ను విడుదల చేశారన్నారు. అందులో ప్రధానంగా మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్లపై అవిశ్వాసం పెట్టాలంటే పాలకమండలి అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాల అనంతరం పెట్టుకొనే వీలుగా జీఓలు స్పష్టంగా ఉందన్నారు. అంతేకాకుండా నాలుగు సంవత్సరాల అనంతరం అవిశ్వాసం పెట్టాలనుకుంటే కౌన్సిల్ సభ్యులంతా కలెక్టర్‌కు లేఖ ద్వారా తెలియజేయాల్సి ఉందన్నారు. అనంతరం కలెక్టర్ అవిశ్వాస తీర్మాణానికి ఏర్పాట్లు చేస్తారన్నారు. అవిశ్వాస తీర్మాణంలో చైర్మెన్, వైస్ చైర్మెన్లకు కనీసం 2/3 రేషియా ప్రకారం ప్రొద్దుటూరు కౌన్సిల్‌లో 29మంది సభ్యులు మద్దతు అవసరం అని జీఓ స్పష్టం చేస్తుందన్నారు. కానీ టిడిపి మరియు కొన్ని ప్రచార మాధ్యమాలు 50శాతం మరియు ఒకరు ఎక్కువ ఉంటే టిడిపి కైవసం చేసుకోవచ్చే అన్న ప్రచారం వాస్తవం కాదన్నారు. ప్రస్తుత టిడిపిలో 17మంది టిడిపి సభ్యులు, ఒకరు కాంగ్రేస్ సభ్యులు ఉన్నారని మిగిలిన 22మంది వైసీపీలోనే కొనసాగుతున్నారని, అలాంటప్పుడు టిడిపి మున్సిపాలిటీ ఎలా కైవసం చేసుకుంటుందని ప్రశినంచారు. ఇది ఈ కౌన్సిల్లో టిడిపికి సాధ్యం కాదని, ఒక వేళ సాధ్యమైనా తాము అవిశ్వాసాన్ని ఎదర్కోమని ముందుగానే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాని ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యం కానిది కూడ సాధ్యమై అవుతుందని ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో మాత్రం కౌన్సిల్ కైవసం చేసుకోవడం టిడిపికి దుస్సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. వైసిపి నుండి టిడిపిలో చేరని కౌన్సిలర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తనకు మద్దతు తెలపడంపై ఆయన వైసీపీ కౌన్సిలర్లకు అభినందనలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తన మీద నమ్మకంతో మద్దతుగా నిలిచిన కౌన్సిలర్లకే తిరిగి కౌన్సిలర్ టికెట్లు కేటాయిస్తామని ఆయన హామి ఇచ్చి గెలిపించుకొని అండగా ఉంటామని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ సీఎస్ ఖాజా మోహీద్దీన్, మాజీ మండల ఉపాధ్యక్షులు మల్లెల రాజారాం రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుల్‌రెడ్డి, పిట్టా బాలాజి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, మన్నె సత్యం, గుర్రం లావణ్య, బలిబిడి విజయలక్ష్మి, పోసా జయలక్ష్మి, ఎంవి సుబ్బారెడ్డి, వడ్ల ఖలీలుల్లా, గరిశపాటి లక్ష్మీదేవి, నాగేంద్ర రెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి మరియు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, ముల్లా జానీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా దర్బార్‌లో 'మంత్రి' మండిపల్లి ప్రజలతో మమేకం

**జిల్లా అభివృద్ధిపై ఇక గురి పెట్టాల్సిన సమయం... 'దూకుడు'తోనే 'చిత్తూరు' ఇంచార్జ్ మంత్రిగా అవకాశం**

**రాజంపేట అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:**
రాజకీయాల్లో అవకాశాలు అందరికి రావు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే వెనక్కి తిరిగి చూసుకునే పరిస్థితి ఉండదు. ఎంతకాలం పనిచేశామన్నది ముఖ్యం కాదు ఏమి చేశామన్నదే ప్రధానం. అధికారం వచ్చాక జనాన్ని మరిచే నేతలకు నేటి రాజకీయాల్లో మనుగడ కష్టం. పవర్‌లో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా జనం ఆదరిస్తేనే లీడర్. ఎన్నికల ముందు కూడ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి రాజకీయ వారసత్వంతో జనంలోనే ఉంటూ తండ్రి పేరుతో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాల్లో కూడ మండిపల్లి ముందుండే వారు. ఫలితంగానే ఎన్నికల్లో టికెట్ రావడం గెలవడం సంచలనమే అయింది. ఈ లక్షణాలే మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఊహించని విధంగా అవకాశం లభించింది. జనంలోకి వెల్లేందుకు చూపిన దూకుడే కలిసి వచ్చింది. అయితే మంత్రి పదవి వచ్చింది కదా అని మండిపల్లి జనాన్ని మరువలేదు. మరింతగా ప్రజలతో మమేకం అవుతున్నారు. మంత్రిగా ఏ మాత్రం వీలు దొరికిన నియోజికరవ్గం వైపు పరుగులు తీస్తున్నారు. ప్రజా దర్బార్‌లతో జనం సమస్యలు పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గంలో ఉంటే చాలు ప్రజా దర్బార్‌తో జనంలోకి వెళుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తున్నారు. అందుకే మంత్రి ఉన్నారంటే చాలు ప్రజలు తమ కష్టాలు, కన్నీళ్లు తీరుస్తారని తరలివస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కూడ అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంత్రి ముందుకు దూసుకువెళుతున్నారు. ఎంతో ఓపికగా మీలో ఒకడిని అంటూ ప్రజా దర్బార్‌లో జనం ముందుకు పరుగులుపెట్టడమే రాంప్రసాద్‌రెడ్డికి కలిసి వచ్చింది. మంత్రిగా పనితీరులో సఫలీకృతం కావడంతోనే తక్కువ సమయంలోనే సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో మరింతగా పడ్డారు. చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఎవరో ఒక సీనియర్ మంత్రికి అవకాశం లభిస్తుందని చాలా మంది మంత్రులు భావించారు. అయితే రవాణా మంత్రిగా రాం ప్రసాద్ రెడ్డి స్పీడు చూసి సీఎం సొంత జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమించారు. ఒకవైపు ఉమ్మడి కడప జిల్లాతో పాటు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కూడ ఏకైక మంత్రిగా పనిచేస్తున్న రాంప్రసాద్ రెడ్డికి చిత్తూరు జిల్లా ఇంచార్జ్ మంత్రిగా అవకాశం లభించడం సాధరణ విశయం ఏమి కాదు. సీఎం జిల్లాలో ఇంచార్జ్ మంత్రిగా పనిచేయడం నల్లేరు మీద నడక కాదు. ఇప్పటివరకు నియోజకవర్గ వైపే దృష్టి సారించి జనం మెచ్చిన మంత్రిగా నిఘా వర్గాల పరిశీలనలో కూడ భేష్ అనిపించుకున్న మంత్రి ఇక అన్నమయ్య జిల్లా అభివృద్ధి బాట పట్టేలా దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. అన్ని జిల్లాల్లో అభివృద్ధికి దిశా నిర్దేశం చేసేందుకు మంత్రులను నియమించిన విశయం తెలిసిందే. జిల్లాకు ఇంచార్జ్ మంత్రి రావడం వల్ల పరిపాలన అభివృద్ధి పనులు జిల్లా స్థాయిలో పార్టీ వ్యవహారాలు దిశానిర్దేశం జరగనున్నాయి. అదే సమయంలో జిల్లా మంత్రిగా తనదైన ముద్ర వేస్తేనే మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాజకీయ ప్రస్థానానికి బలమైన పునాదులు పడతాయి. ఈ ఎన్నికల్లో రాంప్రసాద్ రెడ్డి గెలవడమే సంచలనం. అంతకు ముందు తండ్రి ఇచ్చిన వారసత్వంతో నిరంతరం జనంలోనే ఉండటం వల్ల వారు జై కొట్టారు. పార్టీ అధిష్టాణం కూడ జనంతో మమేకం అయ్యే మండిపల్లికి మంత్రి పదవి ఇచ్చి ప్రమోషన్ ఇచ్చింది. ఇంతవరకు జరిగిన ప్రస్థానం ఒకటైతే మంత్రిగా అన్నమయ్య జిల్లాపై గురి పెట్టి సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. తన నియోజకవర్గంతో పాటు జిల్లాలోని మిగతా 5నియోజకవర్గల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసుకోవాల్సిన అవసరం కూడ ఉంది. మంత్రిగా తనదైన ముద్ర జిల్లాపై వేసినప్పుడే జిల్లా స్థాయిలో జనం కూడ మండిపల్లి వైపు అండగా ఉంటారనడంలో అతిశయోక్తి లేదు.



## అక్రమ ఇసుక తరలించే వాహనాలు, యంత్రాలు సీజ్

**రాజంపేట,నవంబర్ 02,ప్రభాత వార్త :**



రాజంపేట నియోజకవర్గంలోని నందలూరు మండలం టంగుటూరు కుమూరునిపల్లె పాత ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను, యంత్రాన్ని శనివారం నందలూరు తాహశీల్దార్ అమర్నాద్ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు తన అనుచరులతో కలసి అక్రమంగా ఇసుక రవాణా చేసేందుకు సన్నద్ధమయ్యారన్నారు. దీంతో కొంత మంది ఇచ్చిన సమాచారం మేరకు తాహశీల్దార్ హుటాహుటిన పోలీసులతో వెళ్లి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు టిప్పర్లు, రెండు లారీలు, ఒక జెసీబీ, ఒక హిటాచ్చి యంత్రాలను సీజ్ చేసి కార్యాలయానికి తరలించడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కఠినమైన ఆదేశాలు ఇచ్చారని ఇందులో బాగంగానే అక్రమ రవాణా చేసే ఇసుక వాహనాలను, యంత్రాలను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## నేడు అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పర్యటన

**రాయచోటి, నవంబరు 2, ప్రభాతవార్త:**
ఏపీ రాష్ట్ర మంత్రి అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నమయ్య జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు అన్నమయ్య జిల్లా టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉంటారు. కావునా పార్ల మెంటు వ్యాప్తంగా తెదేపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు.

## ప్రతి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు

**- రాష్ట్రష రవాణా, క్రీడల మంత్రి, జిల్లా కలెక్టర్**

**సంబేపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**
ప్రతి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టి రోడ్ల రూపురేఖలు మార్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రోడ్ల గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడేవారని వాటిని తొలగించేందుకు రోడ్ల గుంతలకు మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను నిర్మించడమే ప్రభుత్వ ద్యేయమన్నారు. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ఎనిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రత గ్రామంలో మరమ్మతులకు గురైన రోడ్లకు మరమ్మతులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ జడ్పీటీసీ నరసారెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు, విష్ణువర్ధన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, సహదేవరెడ్డి, మట్లి వేణుగోపాల్ నాయుడు, బీజేపీ నాయకులు రేపన శివప్రసాద్, నారా ప్రభాకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుద్యాల గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తాం - మంత్రి మండిపల్లి



**సంబేపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**
మండలంలోని దుద్యాల గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి మండలంలో పర్యటించారు. గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన నూతన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి, మనల్లుడు మౌర్యారెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, మాజీ జడ్పీటీసీ నరసారెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు, మండల నాయకులు కోటేశ్వర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి, మురళీధర్‌రెడ్డి, అఖండ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాలూకా, సైబర్ క్రైం పీఎస్‌లు తనిఖీ

- పలు సూచనలు జారీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త:**
కడప తాలూకా, సైబర్ క్రైం సెల్, సెంట్రల్ క్రైం స్టేషన్, పెండ్లిమర్రి పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కడప తాలూకా పీఎస్‌లో సబ్బందితో మాట్లాడి వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సీసీటీఎన్ఎస్, కోర్టు కానిస్టేబుళ్లతో మాట్లాడి వారి వృత్తి పరంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మారుతున్న కాలానిక అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. విచారణలో ఉన్న కేసుల పురోగతిని సీఐ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో రికార్డులు పరిశీలించి అప్‌డేట్‌గా ఉంచుకోవాలని ఆదేశించారు. సైబర్ క్రైం సెల్‌ను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు చేశారు. సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని హెల్మెట్, సీటు బెల్టు ప్రాధాన్యత వాహనదారులు గుర్తించి వాహనాలు నడిపే సమయంలో వాటని తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్టేషన్ ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి రోజులో సగ భాగం ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ వెంట కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై తాహిర్ హుసేన్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ ఎస్ఎం అలీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చాంద్‌బాషా, కడప రూరల్ సీఐ చల్లని దొర, పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

- వారం రోజుల్లో 284 బెల్టుషాపులను గుర్తించి దాడులు
- మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డ 213 మందిపై బైండోవర్



**కడప క్రైం, నవంబరు 2, ప్రభాతవార్త:**
జిల్లాలో చట్ట విరుద్ధంగా మద్యం అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు హెచ్చరించారు. గత వారం రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 284 బెల్టుషాపులను గుర్తించి దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. 115 కేసులను నమోదు చేసి 371.1 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని 119 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అక్రమ మద్యం విక్రయిస్తూ గతంలో పట్టుబడ్డ పాత నేరస్థులైన 213 మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. కేవలం ప్రభుత్వ అనుమతి పొందిన షాపుల్లోనే మద్యం విక్రయించాలని, నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిగితే డయల్ 100కు సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు.

## ఉచిత సిలిండర్లు పెద్ద నాటకం

- వైసీపీ రాష్ట్రష అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు



**జమ్మలమడుగు, నవంబరు 2, ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వంలో ఉచిత గ్యాస్ వాగ్దానం అనేది ఆచరణలో చాలా దారుణమైన విషయాలు వెలుగు చూడడం జరిగింది. మన రాష్ట్రంలో గ్యాస్ కనెక్షన్ల రూపంలో ప్రస్తుతం తెల్ల రేషన్ కార్డులు కలిగి ఆధార్ కార్డుతో అనుసంధానమైన రేషన్ కార్డులు మొత్తం కోటి 48లక్షలు కాగా, ఉచిత కనెక్షన్లు 1.8 కోట్ల మందికి మంజూరు చేయడం జరిగింది. ఇన్‌డైరెక్ట్‌గా సాకులు చూపి 40 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్లు రాకుండా చేయడం జరిగింది. ఇది కూటమి ప్రభుత్వం యొక్క మోసం కాదా అని ప్రశ్నించారు. గ్యాస్ సిలిండర్‌కు అప్లై చేసిన ప్రతి వారికి, గ్యాస్ కోసం బుక్ చేసుకున్న వారికి వెంటనే అమౌంట్ లేకుండా ఉచితంగా ఇచ్చే పథకాలను మాత్రమే ఉచిత గ్యాస్ కనెక్షన్ అంటారు కానీ గ్యాస్ కనెక్షన్ అప్లై చేసుకోండి అమౌంట్ కట్టండి తరువాత 48 గంటలకంతా మీ ఖాతాలతో జమ చేస్తామనడం ఏమాత్రం మంచి పద్ధతికాదన్నారు. అలాంటప్పుడు ఈ పథకానికి విలువ ఉంటుందా ఉచితం అని చెప్పిన పథకానికి కూడా అమౌంట్ చెల్లించి తెచ్చుకోవడం ఏమాత్రం మంచి పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులు నడపండి..

**తంబళ్లపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గం పరిధిలోని గ్రామీణ ప్రాంతాల పల్లె వెలుగు బస్ సర్వీసులను నడపాలని మదనపల్లి 1వ డిపో మేనేజర్ వెంకట రమణారెడ్డిని టీడీపీ నాయకులు కోరారు. శనివారం ఏపీపీ టీడీ కార్మిక పరిషత్ 1వ డిపో గౌరవ అధ్యక్షులు గుత్తికొండ త్యాగరాజు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ముద్దలదొడ్డి, వయా కోసువారిపల్లి, తంబళ్లపల్లెతో పాటు మారుమూల గ్రామాల్లో బస్ సర్వీసులు లేక విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. డిపో మేనేజర్ వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతపల్లె వెలుగు సర్వీసుల పునరుద్దరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మదనమోహన్‌రెడ్డి, చిన్నరెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, ఆర్‌జేఎన్ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నాగరాజు, చలపతి, సుధాకర్‌రెడ్డి, రవిలు ఉన్నారు.

## పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

**పెండ్లిమర్రి, నవంబరు 2, ప్రభాతవార్త:**
మండలంలోని పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌ను శనివారం జిల్లాఎస్పీ హర్షవర్ధన్‌రాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు కేసులు పరిష్కరించాలని సీఐ చల్లని దొరని ఆదేశించారు. ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా ఉంచాలని అసాంఘిక కార్యక్రమాల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎక్కడా ఎటువంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్సై మధుసూదన్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా యువకుడికి గాయాలు



**ముద్దనూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:**
ముద్దనూరు మండలంలోని బొందలకుంట గ్రామ సమీపంలో శనివారం నాడు ఆటో బోల్తా పడి ఆరవేటి పల్లె శ్రీనివాస్ అనే యువకుడికి ఎడమ కాలు విరిగి తీవ్ర గాయలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు చింతకుంట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మరో ముగ్గురు యువకులు కూలీలతో కలిసి ఎరువులు లోడు దించేందుకు బొందలకుంట గ్రామానికి వెళ్లి ఎరువులు దించి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ప్రమాదంలో డ్రైవర్ పక్కన కూర్చొని ఉన్న ఆరవేటి పల్లె శ్రీనివాస్‌కు ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఈఎంటీ మహేష్, పైలట్ పవన్‌కుమార్ ప్రథమ చికిత్స అందించి జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ప్రొద్దుటూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి సర్జరీ చేశారని తెలిపారు.

## యస్ఐ ఆధ్వర్యంలో కంపచెట్ల తొలగింపు

**రాజుపాళెం, నవంబరు 02,ప్రభాతవార్త.**
మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శనివారం టంగుటూరు గ్రామ రహదారికి ఇరువైపుల, మరియు బహిరంగ ప్రదేశంలో ఉన్నకంపచెట్లను, పిచ్చిమొక్కలను యస్ఐ కత్తి వెంకటరమణ పోలీసుల సహకారంతో జెసిబి సహాయంతో తొలగించారు. దీంతో పరిసరప్రాంతం శుభ్రమైనది ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉన్నది.



## గ్రామాలలో కార్పోరేట్ స్థాయి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షణీయం



**పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః**
గ్రామాలలో కూడా కార్పోరేట్ స్థాయి వైద్యశిబిరాలు నిర్వహించి రోగులకు వైద్యసేవలు అందించడం హర్షనీయమని నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెదేపా ప్రముఖ నాయకులు పల్లవోలు హేమచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ముదుపులవేముల గ్రామం,కడప రోడ్డులోని బోయకొండ గంగమ్మ ఆలయంవద్ద తిరుపతి శ్రీరమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బందం చే శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి హాజరైయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ తరహా వైద్యం క్షేత్రస్థాయిలోను ప్రజలకు అందించడం హర్షణీయమన్నారు. రమాదేవి ఆసుపత్రి వైద్య బందం మాట్లాడుతూ ఈవైద్యశిబిరానికి 100 మందికి పైగా రోగులు వచ్చారని వారికి అన్ని రకాల వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ శ్రేణులు కార్యకర్తలు నల్లారి అభిమానులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై గృహ సర్వేలో వైద్య సిబ్బంది



**పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః**
ప్రతికూల వాతావరణ మార్పుల దష్ట్యా అందరికి అందుబాటులో ఉండి ఆరోగ్య సమస్యలపై తక్షణం స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని సచివాలయాల పరిధిలోని నిర్దేశించిన ప్రాంతాల్లో ఆరోగ్య బందాలుగా ఏర్పాటై బ్యానరు సహకారంతో ఉచిత వైద్యశిబిరాలు, వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిమిత్తం రక్తపూతల సేకరణ, అధిక రక్తపోటు,మధుమేహ వ్యాధి నిర్ధారణ వ్యాధుల వ్యాప్తికి తీసుకోవాల్సిన నివారణ ఆరోగ్య విద్యా కార్యక్రమాలు , ప్రతి ఇంటిలో జ్వరపు కేసులను వెతికే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో తలపుల పీహెచ్‌సీ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులు, ఏఎన్ఎంలు, ఎల్ఎల్‌హెచ్‌పీ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులు రమణారెడ్డి మృతికి నివాళి



**పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః**
మండలంలోని యర్రగుంటపల్లె గ్రామ పంచాయతీ బసిరెడ్డిగారిపల్లె నందు వైకాపా నాయకులు శ్రీరెడ్డి వారి రమణారెడ్డి(63) మృతిచెందారన్న సమాచారం అందుకున్న నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శనివారం బసిరెడ్డిగారిపల్లెకు విచ్చేసి శ్రీరెడ్డివారి రమణారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వైకాపా నాయకులు ఉన్నారు.

## తంగేడు భూ వివాదంలో వైసీపీ నాయకులు నిజాలు తెలుసుకోవాలి

**బద్వేలు , నవంబర్ 2 (ప్రభాతవార్త):**
బి.కోడూరు మండలం తంగేడు భూ వివాదంలో వైసీపీ నాయకులు పూర్తి నిజాలు తెలుసుకోకుండా మద్దతు ఇవ్వడం శోచనీయమని బీజేపీ నాయకులు బొజ్జా రోశన్న అన్నారు. ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు విషయం తెలుసుకోవడం సుబ్బరాయుడు కుటుంబం భూమిని 10 సంవత్సరాలనుంచి సాగుచేస్తుందని చెప్పడం శోచనీయమన్నారు. 2019లో అప్పటి రెవెన్యూ అధికారుల సహకారంతో అసైన్‌మెంటు కమిటీలో పాస్‌కాకుండా తంగేడుపల్లె పంచాయతీలో లేని భూములకు సర్వే నెంబర్ సృష్టించి ఆన్‌లైన్‌చేసి నకిలి కాగితాలతో హైకోర్టు ద్వారా స్టేటస్ క్రో తెచ్చుకుని అటు కోర్టును, ఇటు అధికారులను తప్పుదోవ పట్టించారన్నారు. సుబ్బరాయుడు అనే వ్యక్తికి ఎలాంటి భూములు లేవనడం హాస్యాస్పాదం, రెవెన్యూరికార్డులు, ఆర్ఎస్ఆర్ ప్రకారం 10 ఎకరాల భూమి ఉన్న విషయం తెలుసుకోవాలన్నారు. వివాధానికి సంబంధంలేని అమాయకులైన దళితులపై కేసులు బనాయించి అర్థరాత్రి పోలీసులు వారి ఇంటికి వెళ్లి కొట్టుకుంటూ తీసుకెళ్లడం ఎంతవరకు సమంజసమన్నారు. రెండు రోజుల పాటు స్టేషన్‌లో ఉంచి కేసులు బనాయించడం దురదృష్టకరమని అధికారులు నిజాలు నిగ్గుతేల్చడంలో వెనకడుగు వేయకుండా నిజాలు బయటకు తెలపాలని బీజేపీ నాయకులు రోశన్న అన్నారు.ఈ భూ వివాదం అంతా ఒక కుట్ర అని వైసీపీ నాయకులు ఆడిన నాటకమన్నారు.

## అవినీతి అంతానికి ప్రతి ఒక్కరూ దోహదపడాలి

**యర్రగుంట్ల, నవంబర్ 02, ప్రభాతవార్త:**



రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్టులో విజిలెన్స్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజిలెన్స్ వీక్‌ని శనివారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ఎంవిఆర్‌టిపిపి నందు గల ఫైర్ స్టేషన్ నుంచి పరిపాలన కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంజనీర్ గౌరీపతి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర నిఘా సంస్థ(సెంట్రల్ విజిలెన్స్ కమీషన్) నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 28 నుండి నవంబర్ మూడో తేది వరకు దాదాపుగా వారం రోజుల పాటు ఈ అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని కేంద్ర ప్రభుత్వ శాఖలకు ప్రభుత్వ రంగ పరిశ్రమలకు విభాగాలకు ఆదేశాలు పంపించాలని అందులో భాగంగా ఉద్యోగులందరితో అవినీతికి వ్యతిరేకంగా తీసుకోము అనే రీతిలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంస్థ 1964లో స్థాపించబడిందని దీని ముఖ్య ఉద్దేశం లంచం ఇవ్వడం తీసుకోవడం నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో విజిలెన్స్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌విఎఫ్ఆర్ఐ రమేష్‌కుమార్, పర్యవేక్షకులు జనరల్ మేనేజర్ ఫైనాన్స్ బాలాజి, సిద్దయ్య, పలు యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై శిక్షణ



**దువ్వూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ఇటివల రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్య గణన చేయాలని ఆదేశించిందని అందులో భాగంగా మండలంలోని సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఇంటిటా నైపుణ్య గణన చేసి యువత భవితకు భరోసా కల్పించాలని ఎంపిడీఓ రామకృష్ణ అన్నారు. నైపుణ్య గణన సర్వేలో 18 నుంచి 59ఏళ్ల వయస్సు వారి వివరాలు సేకరించి, సర్వేలో ప్రధానంగా విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు తదితరాలకు సంబంధించి 25రకాల ప్రశ్నలకు సమాచారం సేకరించాలని అన్నారు. సర్వేలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కో ఆర్డినేటర్ రఘునాథ్ పాల్గొన్నారు.

## రూ.55లక్షలతో రహదారుల మరమ్మతులు

**బద్వేలు, నవంబర్ 2 (ప్రభాతవార్త):**



నియోజకవర్గంలోని రహదారుల మరమ్మతులకు రూ.55లక్షలు నిధులు మంజూరు కావడంతో శనివారం టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి రహదారుల మరమ్మతులు ప్రారంభించారు. నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో ఆర్అండ్‌బి పరిధిలో రహదారులు గుంతలమయం కావడంతో ప్రజలు, వాహనదారులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు రితేష్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రూ.55లక్షల నిధులు మరమ్మతులకై మంజూరుచేయించారు. మండలంలోని బయనపల్లె సమీపంలో రితేష్‌రెడ్డి మరమ్మతుల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రితేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రహదారులు వర్షాల కారణంగా చాలా వరకు రోడ్లన్ని దెబ్బతిన్నాయని, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అంతేకాకుండా అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక నిదులతో రహదారిలోని గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**ముద్దనూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:**



కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం నాడు సీఐ దస్తగిరి ముద్దనూరు మండలంలో బహిరంగంగా మద్యం సేవించే ప్రదేశాలను గుర్తించి తమ సిబ్బందితో ముద్దనూరు పట్టణంలోని సెయింట్ జేవియర్స్ స్కూల్ సమీపంలో జేసీబీ సహాయంతో కంప చెట్లను తొలగించి శుభ్రం చేశారు. సీఐ మాట్లాడుతూ కంపలను తొలగించడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తగ్గుముఖం పట్టి తద్వార జిల్లాలో క్రైం రేట్ తగ్గిందని, అలాగే బెల్టు షాపులు నిర్వహించే వారిపైన మండల వ్యాప్తంగా బైండోవర్ కేసులు కూడ నమోదు చేశామని తెలిపారు. కావున ప్రజలు కూడ మద్యం, గంజాయి, మట్కా, గ్యాంబ్లింగ్ మరియు బెల్టు షాపులపై తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం

**సంబేపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**



మండల పరిధిలోనే గురిగింజకుంట గ్రామం సచివాలయంలో భూమిరీ సర్వే కార్యక్రమానికి శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామ సభలు నిర్వహించి రెవెన్యూ అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని రైతులకు భూ సమస్యలపై ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతికి, యువత భవితకు లోకేష్ అమెరికా పర్యటనతో భరోసా

**రాజంపేట అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రగతికి, యువత భవితకు భరోసా నిచ్చేలా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన సాగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్ అన్నారు. 2024 ఎన్నికలలో ఎన్నో ఆశలతో అఖండ విజయాన్ని అందించిన తెలుగు ప్రజలు, ముఖ్యంగా యువత కోసం పెట్టుబడులు, ఉపాధి కల్పన లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన దిగ్విజయంగా సాగిందని అన్నారు. లోకేష్ పర్యటనలో ఆయనతో పాటు ఈ ప్రయత్నంలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ నుండి మొదలై అమెరికాలో దిగి క్షణం తీరిక లేకుండా అమెరికాలోని పలు ప్రఖ్యాత కంపెనీలతో సమావేశాలు, సుదీర్ఘ చర్చలు, ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులకు అనువైన అవకాశాలు వివరిస్తూ, సాంకేతిక విజ్ఞాన వేదికలపై ప్రజంటుషన్‌లతో పాల్గొనే అవకాశం లభించడం తానా మాజీ అధ్యక్షునిగా ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. వందలాది మందిని సమాధానమిస్తూ, లోకేష్ చూపిన పరిణితి పార్టీకోసం పనిచేసిన ఎన్నారైలను ముందుకు నడిపిస్తూ చూపిన చొరవ ఎప్పుడూ మరచిపోలేదన్నారు. పార్టీ అభిమానులను సైతం నిత్యం కలుస్తూ వారికి జన్మభూమిలో సహాయ కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేసి నాయకత్వం హర్షణీయం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వేగాన్ని ఆయనలో ఉన్న దార్శనికతను పుణికి పుచ్చుకున్న వారసుడిగా మంత్రిగా నారా లోకేష్ అమెరికా పర్యటన ఫలితాలు త్వరలో ఆంధ్ర రాష్ట్ర పురోగతికి ఇతోధికంగా సహకారం అందిస్తాయని సతీష్ ధీమా వ్యక్తం చేశారు.

## ఎమ్మెస్ రాయుడు మరణం కమ్యూనిస్టు కార్మిక ఉద్యమానికి తీరని లోటు

**రాజంపేట అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:**
రాజంపేటలో కమ్యూనిస్టు పార్టీకి పెద్ద దిక్కుగా నిలిచిన ఎమ్మెస్ రాయుడు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి కార్మిక ఉద్యమానికి తీరని లోటని సీపీఐ, ఏఐటీయూసీ, వ్యవసాయ కార్మిక సంఘం, దళిత కుల పోరాట సమితి, గిరిజన సమాఖ్య, ఏఐటీయూసీ అనుబంధ భవణ నిర్మాణ కార్మిక సంఘం, ఆటో యూనియన్, హమాలి, ఆర్టీసి, ఎంప్లాయిస్ యూనియన్ సిపిఎం నాయకులు అన్నారు. గుండె పోటుతో శుక్రవారం రాత్రి మరణించిన ఎమ్మెస్ రాయుడు మృతదేహానికి ఆయా సంఘాల నేతలు శనివారం నివాళులు అర్పించారు. పోరాటాలు, త్యాగాలు మరువలేనివని ఆయన స్ఫూర్తితో కారినమక వర్గం కమ్యూనిస్టు పార్టీ మరింత బలంగా పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కార్మిక వర్గాల కోసం పనిచేసినప్పుడే ఆయనకు అసలైన నివాళి అర్పించినట్టు అవుతుందని వారు అన్నారు. అనంతరం ఆయన అంతిమయాత్ర సాయి నగర్‌లోని ఆయన ఇంటి వద్ద నుండి ఎర్రజెండాలు చేతబట్టి ఎమ్మెస్ రాయుడు అమర్ రహే, జోహార్లు ఎమ్మెస్ రాయుడు అంటూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్మిక వర్గ నాయకులు రామ్‌నగర్ వరకు ఆయన అంతిమయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎస్ నరసింహులు, కడప జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, సహాయకార్యదర్శి పి.మహేష్, ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, నాగ సుబ్బారెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు చిట్వేలు రవి కుమార్, సిపిఐ కడప జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట శివ, బాదుల్లా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పండుగల మని, తోపు కృష్ణప్ప, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధ నాయక్, దళిత కుట పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్యం సుధీర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణ దేవరా, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సరోజమ్మ, సిపిఐ నాయకులు దార్ల రాజశేఖర్, ఏపీఎండిసి నాయకులు మురళీ కృష్ణ, గంగాధర్, చైతన్య, పట్టణ కార్యదర్శి సికిందర్, ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వర రావు, గంగయ్య, ఆటో యూనియన్ హమాలి మున్సిపల్ వర్కర్స్, ఆశా వర్కర్స్, మిడ్ డే మీల్స్ వర్కర్స్, వీరితో పాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు.

## మద్యం రేట్లు తగ్గేది ఎప్పుడు



**బద్వేలు అర్బన్, నవంబర్ 2 (ప్రభాతవార్త):**
రాష్ట్రంలో నవంబర్1 నుంచి మద్యం రేట్లు తగ్గుతాయని మద్యం ప్రియులు ఆశపడ్డారని అయితే వాళ్ల ఆశలు నిరాశలు అయ్యాయని అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు బి.కేశవయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్బాటంగా మద్యం రేట్లు తగ్గిస్తారని నవంబర్ 1 నుంచి కొత్త రేట్లు వస్తాయని నూతన మద్యం పాలసీ విధానం ప్రవేశపెడతారని చెప్పి పాత ధరలతోనే విక్రయిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు మద్యం ధరలు తగ్గించకపోతే మద్యం దుకాణాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కమితి అధ్యక్షులు పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మునెయ్య, కే.ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు1 నుంచి 30 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

**జమ్మలమడుగు, నవంబరు 2, ప్రభాతవార్త:**
జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 1 నుంచి 30 వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఊరేగింపులు, ధర్నాలు, సభలు నిర్వహించుటకు తప్పనిసరిగా పోలీసు వారి నుంచి ముందస్తు అనుమతి పొందాలని జమ్మలమడుగు మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రమాకాంత్ తెలిపారు. అతిక్రమించిన వారు పోలీసు వారు తీసుకొనే చట్టరీత్యా చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు.

## పొలతల క్షేత్రం మల్లేశ్వర స్వామి కార్తీక మాసం గోడపత్రాల ఆవిష్కరణ

**పెండ్లిమర్రి, నవంబరు 2, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పొలతల శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం 2024 వారోత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి చేతుల మీదుగా గోడపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్తీక మాసోత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మల్లేశ్వర స్వామి అక్కదేవతల బండెన్న స్వాముల కరుణ కటాక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణ నాయక్, టీడీపీ నాయకులు సిరిగిరెడ్డి రాజారెడ్డి, మండల టీడీపీ ఇన్‌ఛార్జి గంగిరెడ్డి, అన్నమయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు విద్యాసామగ్రి వితరణ

**సంబేపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**
మండలంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు వెటర్నరీ అసిస్టెంట్ ప్రసన్న కుమార్తె సమన్వి పుట్టిన రోజు సందర్భంగా శనివారం విద్యార్థులకు విద్యా సామగ్రి పెన్సిళ్లు, రైటింగ్ ప్యాడ్స్, రబ్బర్లు, స్కూలు వంటి వస్తువులు అందజేశారు. ఎంఈవోలు రమాదేవి, శ్రీనివాసులు మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించాలన్నారు. దాతను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరనాయక్, ఉపాధ్యాయులు జయమ్మ, ఎంఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్యుమెంట్స్ పోయినవి

బడుగు శారద భర్త బడుగు వెంకటరమణ (లేట్) ఇంటినెంబర్ 25/616-1 వసంతపేట, రామేశ్వరం రోడ్డు, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఏపీ.. 10/10/2024న ఇంటి నుండి జిరాక్స్ కొరకు రామేశ్వరం వెళుతుండగా ఒరిజనల్ డాక్యుమెంట్ పోయినది. నెం.1480/2005 మరియు లింక్ డాక్యుమెంట్ నెంబర్ 2463/1945 పై రెండు డాక్యుమెంట్లు పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు తెలుపగలరు.

## జాతీయ రహదారి మరమ్మతు పనులు



**ఒబులవారిపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పులివారిపల్లె మండలంలో మంగంపేట, ముక్కవారిపల్లి ప్రధాన రహదారిలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పాడైపో వడంతో టీడీపీ రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి మరియు ఎమ్మెల్యేఅరవ శ్రీధర్‌లు జాతీయ రమదారులు రోడ్లకు గుంతలకు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, మహేంద్రరెడ్డి, కూటమి నాయకులు గుణపాటి చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రత్యేక చట్టపరమైన అవగాహనశ్రిక్షణ కార్యక్రమం

**కడప లీగల్, నవంబరు 2, ప్రభాతవార్త:**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెంక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబాఫకృద్దీన్ న్యాయ సేవా సదన్ నందు ప్యానల్ న్యాయవాదులకు, పారా లీగల్ వాలంటీర్లకు, లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు, లీగల్ సర్వీసెస్ సిబ్బందికి ప్రత్యేక చట్టపరమైన అవగాహన/శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ కేస్ మేనేజ్‌మెంట్ సిస్టం, లీగల్ సిస్టం మేనేజ్‌మెంట్ సర్వీసెస్, ఎల్‌జీబీటీ క్యూఐఏ మరియు కమ్యూనిటీ మెంబర్స్, లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు మండల, జిల్లా లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకం పరిశీలన



**లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 02, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఏపి మోడల్ స్కూల్‌లో శనివారం డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారులు చక్రేనాయక్, వెంకట సుబ్బయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత కరువైతే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డొక్కా మాణిక్యమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం వడ్డించాలన్నారు. మెనూ ప్రకారం లేకపోతే చర్యలు తప్పవన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో ప్రసారభారతి కేంద్రంలో
### బి గ్రేడ్ కళాకారుడిగా తుమ్మల హరినాథ్ ఎంపిక

**లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 02, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లెకు చెందిన కళాకారుడు తుమ్మల హరినాథ్, గత నెలలో ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో కడపలో నిర్వహించిన ఆడిసన్ కార్యక్రమాలలో బి గ్రేడ్ కళాకారుడిగా ఆటు రంగస్థలం, ఇటు జానపదంలలో ఎంపికైనట్లు తుమ్మల హరినాథ్ తెలిపారు. ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాల్లో మాస్టర్ భజన గురువుగా, కోలాటం మాస్టర్‌గా పలువురికి కోలాటం, తాళం భజనలో శిక్షణ ఇచ్చి కళాకారులుగా తయారు చేసిన తుమ్మల హరినాథ్ ఎంపికైనను, పలువురు కళాకారులు ఈ సందర్భంగా అభినందించారు. సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ రాయభారం, గయోపాఖ్యానం, శ్రీ వెంకటేశ్వర మహత్యం తదితర నాటకాలలో శ్రీకృష్ణుడు, సత్య హరిశ్చంద్ర, శ్రీవెంకటేశ్వరస్వామి పాత్రలు వేసి ప్రేక్షకుల మన్ననలు పొందిన తుమ్మల హరినాథ్‌ను టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు హార్మోనిస్ట్ జి. మహదేవ, గాయకులు రామకృష్ణ, బ్రహ్మానందరెడ్డి, రాజగోపాల్, తపలిస్టులు శర్మస్వామి, సురేష్, వెంకటేష్, నరేష్, తిప్పయ్య, రామాంజులు, హార్మోనిస్టులు వలిసాబ్, పార్ధసారధి స్వామి, జి. బాబు, గాయని లక్ష్మీదేవి తదితర కళాకారులు అభినందించారు. ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో ప్రసారభారతిలో బి గ్రేడ్ కళాకారుడిగా ఎంపిక కావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు భవిష్యత్‌లో తుమ్మల హరినాథ్ ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో ప్రసారాలలో తన గానామృతం వినిపించి మంచి గ్రేడ్ సాధించాలని పలు గ్రామాలు, నాటకాలలో వివిధ పాత్రలు వేసి ప్రదర్శనలు ఇచ్చి ప్రేక్షక ప్రజల, నాయకుల, పెద్దల మన్ననలు, సన్మానాలు, అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## 5న కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు

**మైదుకూరు,నవంబర్ 02,ప్రభాతవార్త:**
మైదుకూరు మున్సిపాలిటీ లోని ధరణి తిమ్మాయి పల్లె గ్రామంలో నీళ్ల స్వామిగా పిలవబడే అవధూత కొండయ్య స్వామి వారి 43వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినున్నట్లు అవధూత కొండయ్య స్వామి ఆశ్రమంలో 43 వజన్మదిన వేడుకల్లో భాగంగా ఈ నెల 5వ తేదీన జరిగే వేడుకల్లో భాగంగా ఉరవకొండ గ్రామాల వారిచే పంట వారితో భక్తులందరికీ నిత్య అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు.6వ తేదీన వృషభరాజులచే బండలాగు పోటీలు నిర్వహించి పెద్ద బండ,చిన్న బండ లకు వృషభ రాజులచే బండలాగుడు పోటీలు నిర్వహించి 5 ప్రైజ్ బహుమతులు పోటీలు అనంతరం అందజేస్తారు. ఎనిమిదో తేదీన మనషులచే గుండు ఎత్తు పందెం,పరుగు పందెం,ఏర్పాటు చేయడంతో పాటు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 5వ తేదీన చెక్క భజన,కోలాటం,జబర్దస్త్ వారితో కార్యక్రమం,గొప్ప పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటాయని అవధూత కొండయ్య స్వామి వారి భక్త బృందం తెలిపింది.

## చైను దొంగతనాలు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

-బంగారు చైన్లు,ండు స్కూటర్లు స్వాధీనం

**మైదుకూరు, నవంబర్ 02,ప్రభాతవార్త:**
మైదుకూరు పట్టణంలో దసరా పండుగ ఉత్సవాల్లో మహిళ మెడలో ఉన్న బంగారు లాక్కొని పారిపోయిన షేక్ ఆజాం అలి(35 సం॥)మోచంపేట వీధి, కడప పట్టణంలో నివాసముంటున్న ముద్దాయి ప్రొద్దుటూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్, మన్నూరు తెలియజేశారు. మీడియా సమావేశంలో డిఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మైదుకూరు,ప్రొద్దుటూరు,మన్నూరు పరిధిలో మహిళల మెడలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలకు పాల్పడ్డ దొంగను మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ ఎస్.హాశం వారికి రాబడిన కచ్చితమైన సమాచారం మేరుకు అర్బన్ ఎస్సై బి.ఘణ మదిలేటి,హెడ్ కానిస్టేబుల్ రమణ, శివ గణేష్, నవీన్, తిరుమలయ్య పక్కా సమాచారంతో అరెస్ట్ చేసి మూడు బంగారు చైన్లు, నల్లపూసల దండ స్వాధీన పరుచు కోవడమైనది తెలియజేశారు. వారిని డీఎస్పీ అభినందించారు.అంతేకాకుండా ముద్దాయి బైక్ దొంగతనాలు కూడా పాల్పడుతున్నట్లు విచారణలో తేలడంతో రెండు బైక్ వాహనాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.



### గ్రామ వ్యవసాయ సహాయకులు
## రైతులకు అందుబాటులో ఉండాలి



**కమలాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:**
సహాయ వ్యవసాయ సంచాలకులు, కమలాపురం వారి కార్యాలయంలో ఉదయం కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని వల్లూరు, కమలాపురం, ఎర్రగుంట్ల మండలాలలోని రైతు సేవా కేంద్రాల ఇన్‌ఛార్జిలకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి రబీ సీజన్ పంటలపైన శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే శనగ, మినుము పంటలకు ఆశించే తెగుళ్ల మరియు వాటి నివారణ చర్యల గురించి తెలిపారు. మినుము పంటలో వచ్చే రసం పీల్చే పురుగులైన తామర పురుగులకు ఫిప్రోనిల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తెల్లదోమ పచ్చ దోమ నివారణకు అసిటమిప్రిడ్ 60 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలన్నారు. పొలంలో తప్పనిసరిగా జిగురు పూసిన అట్టలను అమర్చాలని సూచించారు. తెగులు నివాఱనకు కార్బెండజం మాంకోజబ్ మందును 2.5 గ్రాములు లీటరు నీటికి లేదా టెబుకొనజోల్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసి తెగుళ్లను నివారించవచ్చన్నారు. వేరుశనగ పంట సాగు చేసిన రైతులు పూత దశలో 40-45 రోజుల వ్యవధిలో ఎకరానికి 200 కేజీల జిప్సంను 5 సె.మీ లోతులో పడే విధంగా వేసుకోవాలని తెలిపారు. పాడి పంటలు మాసపత్రిక చందాను రైతులతో కట్టివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు సరస్వతి, సాయిజ్యోతి, శ్రీకాంతరెడ్డి, సంతోషిని, వ్యవసాయ విస్తరణాధికారి పి.దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:**
ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలికిరి మండలం హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలంలోని పత్తేగడ పంచాయతీలో హౌసింగ్ ఏఈ లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఇంటి నిర్మాణ పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:**



మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలికిరి సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం సీఐ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట నిర్వహించడం జరిగితే గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు తిరుగుతున్నా సమాచారం ఇవ్వాలన్నారు. తమ సిబ్బందితో అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే తమ 9440796746 నంబరుకు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## 5న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటన

**కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:**
కలికిరి మండలంలో ఈ నెల 5వ తేదీ మంగళవారం పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటలకు అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

## కారు డీ కొని వ్యక్తి మృతి

**రాజంపేట,నవంబర్ 02,ప్రభాత వార్త :**



కడప చెన్నై ప్రధాన రహదారి రాజంపేట మండలం వెంకట రాజంపేట గ్రామం వద్ద శనివారం కారు డీ కొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనలో పెనగలూరు పెంచెలయ్య (65) అక్కడి కక్కడే మృతి చెందాడు. మన్నూరు పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మృతుడు రోడ్డు దాటుతుండగా తిరుపతి వైపు నుంచి అతి వేగంగా వస్తున్న కారు డీ కొనడంతో ఆయన అక్కడి కక్కడే మృతి చెందాడని తెలిపారు. గ్రామస్థులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటా హుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

### పిడియస్‌యు అర్థశాతాబ్దోత్సవ సభలను జయప్రదం చేయండి




**రాజంపేట,నవంబర్ 02,ప్రభాత వార్త :**
ఈ నెల 5వ తేదీన విజయవాడలో ఎంబీవీకే భవన్‌లో జరుగు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్‌యు) ఆధ్వర్యంలో జరిగే 50వసంతాల వ్వర్ణోత్సవ సభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అర్ధ శాతాబ్దోత్సవ వాల్ పోస్టర్‌లను అన్నమయ్య జిల్లాలోని రాజంపేట గీతాంజలి డిగ్రీ కళాశాలలో పిడియస్‌యు సంఘం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బరాయుడు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాల నుంచి విధ్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విధ్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సమసమాజ స్థాపనే ధ్యేయంగా ఈ సంఘం ఉద్యమిస్తుందన్నారు. ఈ నెల 5వ తేదీన విజయవాడలో జరిగే 50వసంతాల సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పిడియస్‌యు జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లకు మరమ్మతులతో మహర్దశ

**తంబళ్లపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త:**



సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం గత వైకాపా పాలనలో ఏర్పడిన గుంతలు పూడ్చడానికి మిషన్ పార్ట్ హోల్ ఫ్రీ ఏపీ (గుంతల రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ పట్టనున్నట్లు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోటకొండ ప్రధాన రహదారి నుంచి తంబళ్లపల్లె ప్రధాన రహదారి మఠం వరకు రూ.3.50లక్షల తారు రోడ్డు మరమ్మతు పనులకు పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలన ఆశాంతం అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అరాచకాలు, భూ దోపిడీలు, ఇసుక, మైనింగ్, మద్యం మాఫియా తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని తీవ్రంగా విమర్శించారు. కనీసం రహదారులలోని గుంతలు సైతం ఈ అవినీతి ప్రభుత్వం పూడ్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజల మన్ననలు పొందినట్లు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మహిళా మణులకు దీపం పథకం కింద 3 సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త సీడ్ మల్లికార్జుననాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మోపూరి రెడ్డప్ప, రాజేష్, చిన్నరెడ్డప్ప, భద్ర నాయక్, గురుమూర్తి, బేరి శ్రీనివాసులు, సోమశేఖర్, కన్నెమడుగు బాబు, నాగేంద్ర నాయుడు, రామచంద్ర, శ్రీనివాసులు, కాంట్రాక్టర్ చిన్నప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**పులివెందుల, నవంబరు 2, ప్రభాతవార్త ః**
సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన దాదాపు రూ.29లక్షల మొత్తానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. పులివెందుల పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం దాదాపు 28మంది లబ్ధిదారులకు ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ఆయన అందించారు. లక్కిరెడ్డి శ్రీనివాసులురెడ్డికి రూ.2.45లక్షలు, యశ్వంత్‌శ్రీకి రూ.1.14లక్షలు, చలమా వినయ్‌కుమార్‌రెడ్డికి రూ.70వేలు, కోడూరు సుహిత్‌రెడ్డికి రూ.55వేలు, సాలవేముల దస్తగిరికి రూ.45వేలు, సోమా లక్ష్మిరెడ్డికి రూ.31వేలు, సోమ వెంకగళ దివ్యాంష్‌రెడ్డికి రూ.20వేలు, వెన్నపూస గౌతమ్‌రెడ్డికి రూ.20 వేలు, వేముల మండలానికి చెందిన ముచ్చుకుంట్ల వెంకట చలమారెడ్డికి రూ.1.30లక్షలు, ముతుకూరు కిషోర్‌కుమార్‌రెడ్డికి రూ.1.05లక్షలు, రామిరెడ్డి భరత్‌కుమార్‌రెడ్డికి రూ.61వేలు, సుంకర అంకాలమ్మకు రూ.25వేలు, తొండూరు మండలానికి చెందిన దేవిరెడ్డి నాగలక్ష్మిరెడ్డికి రూ.1.50లక్షలు, కోడూరు చంద్ర సుధామణికి రూ.30వేలు, వేంపల్లె మండలానికి చెందిన ముంటిమడుగు సత్యనారాయణకు రూ.60వేలు, కరిమిరెడ్డి జయశ్రీకి రూ.17వేలు, సింహాద్రిపురం మండలానికి చెందిన చిన్నగాండ్ల హారికకు రూ.1.13లక్షలు, పోరెడ్డి అభిషేక్‌రెడ్డికి రూ.60వేలు, చక్రాయపేట మండలానికి చెందిన వేమిరెడ్డి సుజనకు రూ.1.02లక్షలు, లింగాల మండలానికి చెందిన కుడుముల వెంకట సత్యకు రూ.18వేలు ముఖ్య సహాయ నిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని, పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, చెక్కులు మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రిష్టియన్‌లైన్‌లో నీటి సమస్య లేకుండా చేస్తాం



**పులివెందుల, నవంబరు 2, ప్రభాతవార్త ః**
పులివెందుల పట్టణంలోని క్రిష్టియన్‌లైన్‌లో అలుముకున్న నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ హామీ ఇచ్చారు. గత 20 రోజులుగా క్రిష్టియన్ లైన్‌లో నీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆందోళనకు శనివారం దిగారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ చైర్మన్ అక్కడికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపుతామన్నారు. ఈ కూటమి ప్రభుత్వం నిర్వాకం వల్లనే మున్సిపాలిటీలోని ప్రజలకు నీటి సమస్య, వీధిదీపాల నిర్వహణ, డ్రైనేజి నిర్వహణ, చెత్తనిర్వహణ వంటి ప్రాథమిక అవసరాలు కూడా తీర్చలేని దుస్థితి నెలకొందన్నారు. కనీసం బిల్లులు కూడా సీఎఫ్‌ఎంఎస్‌లో ముందుకు కదలకుండా కక్ష కట్టారన్నారు. దీనిపై ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో త్వరలో ప్రజా ఉద్యమం చేయడానికి కూడా సన్నాహాలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఏ రోజు కూడా నీటి కష్టాలు ఎదురైన సంఘటనలు లేవన్నారు. ప్రజలంతా అన్ని విషయాలను గమనించాలని ఆయన కోరారు.

## ఉచిత గ్యాస్ పథకం పాక్షికంగానే అమలు

**వేంపల్లె, నవంబరు 2, ప్రభాతవార్త ః**



ఉచిత గ్యాస్ పథకాన్ని రాష్ట్రంలో ప్రభుత్వం పాక్షికంగానే అమలు చేస్తోందని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉచిత గ్యాస్ పథకం పేరుతో ప్రభుత్వం ఏడాదికి ప్రజలకు ఇస్తోంది రూ.2684కోట్లు అన్నారు. కరెంటు సర్దుబాటు ఛార్జిల పేరుతో ప్రజల నుండి లాక్కుంటున్నది రూ.6073కోట్లు అన్నారు. ప్రతి ఇంటికీ ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తామని మేనిఫెస్టోలో చెప్పారన్నారు. రాష్ట్రంలో 154లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని, ఉచిత గ్యాస్ ఇవ్వాలంటే ఏడాదికి రూ.4వేల కోట్లు కావాలన్నారు. కానీ ప్రభుత్వం రూ.2684 కోట్లు మాత్రమే ఇస్తోందన్నారు. దీన్ని బట్టి ఈ పథకం 54లక్షల కనెక్షన్లకు వర్తించడం లేదన్నారు. కరెంటు సర్దుబాటు ఛార్జిలను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు రక్త నిర్ధారణ పరీక్షలు




**కమలాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:**
కమలాపురంలోని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు బాటని, జువాలజీ శాఖల ఆధ్వర్యంలో ప్రగతి కళాశాలలో రక్త నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగతి కళాశాల ప్రిన్సిపల్ రాఘవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ రక్త నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా.జి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ యువతలో రక్తం పునరుత్పత్తి ఎక్కువ స్థాయిలో ఉంటుంది కాబట్టి యువత యువత ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానాన్ని చేయవచ్చని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.ఎం.లక్ష్మయ్య మాట్లాడుతూ నేటి విద్యార్థులు రక్తదానం చేయడం వలన సమాజానికి ప్రత్యక్షంగా సేవ చేసిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ 2వ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ అయ్యవారు, బాటనీ శాఖాధ్యక్షులు హనీఫ్ జువాలజీ శాఖ అధ్యక్షులు జ్యోతిర్మయి, రసాయన శాస్త్ర శాఖాధ్యక్షులు వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### బహిరంగ మద్యపాన నిరోధానికి పోలీసుల చర్యలు

- శుభ్రపరిచి యువతకు క్రీడలకు అనువుగా తీర్చిదిద్దిన పోలీసులు
- జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపిన యువత

**కమలాపురం, నవంబరు 2, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కమలాపురం సీఐ ఎస్‌కె రోషన్ మరియు ఎస్సై ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది సహకారంతో పోలీసు స్టేషన్ పరిధిలో కంపచెట్లు, ఇతర పిచ్చి మొక్కలను తొలగించి క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దారు. కమలాపురం టౌన్‌లోని గఫర్ పెట్రోల్ బంక్, గిద్దంగివీధి, తదితర ప్రదేశాల్లో బహిరంగ మద్యపానం చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆ ప్రదేశాలను పోలీసు సిబ్బంది శుభ్రపరిచి అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ ప్రదేశాలను యువత కోసం క్రీడామైదానాలుగా తీర్చిదిద్ది క్రికెట్, వాలీబాల్ ఆడుకునే విధంగా చర్యలు తీసుకున్నందుకు యువత జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.



## టౌన్‌బ్యాంకు ఎన్నికల ఓటర్ల జాబితా వెల్లడి

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**
మదనపల్లె కోఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా బ్యాంకు కార్యాలయంలోని నోటీస్‌బోర్డు నందు ప్రకటించడం జరిగిందని సిఈఓ పివి.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన ఓటర్ జాబితా ఏక్లాస్ సభ్యుల లిస్టు నోటీస్‌బోర్డు ఉంచడమైనదన్నారు. ఏ క్లాస్ సభ్యులు తమ వివరాలను బ్యాంకు పనివేళల్లో వచ్చి ఓటర్ బాబితాను పరిశీలించుకోవచ్చునన్నారు. ఇందులో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా 10వ తేదిలోగా తెలియజేయవచ్చునన్నారు. గుర్తింపు కార్డులు లేని ఏ క్లాస్ సభ్యులు వెంటనే రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ఆధార్‌కార్డుతో బ్యాంకు నందు సమర్పించి గుర్తింపు కార్డును పొందాలన్నారు. 11న తుది ఓటర్ జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు.

## ఆధిత్య కళాశాలలో మోటివేషనల్ ప్రోగ్రాం

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :**



మాట్లాడుతున్న దృశ్యం

పట్టణ సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బిటెక్ విద్యార్థులకు మోటివేషనల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటీవేషనల్ ఎక్సఫోర్ట్-స్టార్ టాప్ ఎంటర్‌ప్రైజర్ ఫౌండర్ వైజాగ్‌కు చెందిన ఎం.విజయకుమార్ రీజనల్ డైరెక్టర్ సైబర్‌డిపరన్స్, సైబర్ డిపరన్స్‌స్కిల్ మీద ఉన్న అనుభవంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కోర్సుల వల్ల కలిగే ఉపయోగాలు, వీటిని ఉపయోగించుకొని ఉద్యోగ అవకాశాలు ఏ విధంగా పొందాలన్నది వివరించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఈ మోటివేషనల్ ప్రోగ్రాం లాంటి మరెన్నో ప్రోగ్రామ్‌ల్లో పాల్గొన్ని స్కిల్స్ పెంచుకోవాలని వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ఛైర్మెన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎన్.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, త్రిబుల్ ఈఈ హెడ్‌ఆఫ్ డిపార్ట్‌మెంటు డాక్టర్ కెవి.వరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



**గాలివీడు, నవంబర్ 2(ప్రభాతవార్త):**
ప్రతి 3 నెలలకు ఒకసారి గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. శనివారం గాలివీడు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌ల ఎదుట వారి వెంట తెచ్చుకున్న సమాచారాన్ని చదివి వినిపించారు. కొంత మంది అధికారులు కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ భాగ్యలత, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ జవహర్‌బాబు, వైస్ ఎంపీపీ యదుభూషణరెడ్డి, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామికి వస్త్రాలు సమర్పణ



**టి.సుండుపల్లి, నవంబర్02,ప్రభాతవవార్త :**
మండలంలోని ముడుంపాడు పంచాయితీ ఆరోగ్యపురంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస ఆరంభ శనివారం అర్చకుడు అమృత నాయక్ అభిషేకము, అలంకరణ నిర్వహించారు.ఈ సందర్భంగా బుక్కే సావిత్రి, క్రిష్ణా నాయక్‌లు స్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంచి పెట్టారు.

## నలుగురు జూదరుల అరెస్టు - రూ.4200 స్వాధీనం

**చిన్నమండెం,నవంబర్ 02, ప్రభాతవార్త:**
మండలంలోని చిన్నర్సుపల్లె గ్రామం వంక వద్ద కంపచెట్లలో జూదం ఆడుతున్న నలుగురిని శనివారం ఎస్ఐ సుధాకర్‌బాబు సిబ్బందితో దాడి చేసి పట్టుకొన్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి 4200 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు. అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### పంటల భీమా పథకంపై
## రైతు సేవా కేంద్ర సిబ్బందికి శిక్షణ

**లక్కిరెడ్డిపల్లె,నవంబర్ 02, ప్రభాతవార్త:**
లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలు లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, వీరబల్లి మండలం రైతు సేవా కేంద్ర సిబ్బందికి, వ్యవసాయ శాఖ అధికారులకు శిక్షణను శనివారం ఎంపిడివో సభా భవనం నందు లక్కిరెడ్డిపల్లె ఎడి జయరాణి, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త మానస, సహాయ వ్యవసాయ శాఖ సంచాలకులు మస్జీద్‌లు పంటల భీమా పథకంపై మాట్లాడుతూ ప్రస్తుత రబీ సీజన్‌లో, రాబోయే ఖరీప్, 2025, రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి పంటల భీమా పథకంపై ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగిందని, దీని ప్రకారం పంటల భీమా కొరకు రైతులే స్వయంగా ప్రీమియం చెల్లించాల్సిన ఉంటుందని, పంట రుణం పొందిన రైతులయితే రుణం పొందిన బ్యాంకు ద్వారా పొందిన రుణంలో నుంచే ప్రీమియాన్ని చెల్లించవచ్చని, ఒక వేళ రైతులు పంట రుణం తీసుకొనట్లయితే అటువంటి వారు కామన్ సర్వీస్ సెంటర్, మీసేవ, గ్రామ సచివాలయం నందు దరఖాస్తు చేసుకొని ప్రీమియంను చెల్లించవచ్చని, ప్రస్తుతం ఈ రబీ సీజన్‌కు గాను వరి పంట, వేరుశెనగ పంట, టమోటా పంటలను భీమా కొరకు చేయడం జరిగిందని శిక్షణా కార్యక్రమం నందు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్‌రాజు, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి రామకృష్ణమరాజు, మండల వ్యవసాయ అధికారి కె. రమేష్‌బాబురావు, రామాపురం మండల వ్యవసాయ అధికారి నాగమణి, వీరబల్లి మండల వ్యవసాయ అధికారి స్వాతి, డివిజన్‌లోని రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## ముందస్తు జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, నవంబరు 2, ప్రభాతవార్త:**
జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.శ్రీదేవి, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫకృద్దీన్‌లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చాంబర్ నందు సెకెండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తులకు ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14.12.24న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు.

# మంచం పట్టిన పల్లెలు



- చికెన్ గున్యా, టైఫాయిడ్ జ్వరాలతో మంచం ఎక్కిన ప్రజలు - పాఠశాలలోనూ పడకేసిన జ్వరాలు - పల్లెలవైపు చూడని వైద్య సిబ్బంది



**లక్కిరెడ్డిపల్లె, నవంబర్ 02, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో మండలంలోని పలు గ్రామాల ప్రజల విపరీతమైన విష జ్వరాలతో మంచం పట్టారు. వర్షాభావ పరిస్థితులు తక్కువైనా దోమల బెడద ఎక్కువై చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు అధికమై గ్రామీణ ప్రాంత ప్రజలు ఆసుపత్రులపాలమవుతున్నారు. మండలంలో కోనంపేట, దేవళంపల్లె పిహెచ్‌సిలతో పాటు లక్కిరెడ్డిపల్లెలో పిహెచ్‌సి స్థాయి ఆసుపత్రులు అందుబాటులో ఉన్నాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందించాల్సిన వైద్య సిబ్బంది వారికి ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు ఇచ్చే మందులను వాడుతూ మంచం ఎక్కుతున్నారు. ఎక్కడ కూడా వైద్యులచే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు. మండలంలోని మద్దిరేవుల గ్రామం బిల్డింగ్ ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు చికెన్ గున్యా, టైఫాయిడ్ జ్వరాలతో మంచాన పడి నడవలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కాళ్లు, చేతులు వాపులు రావడంతో నడలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలతో పాటు పండు ముసలి వరకు జ్వరాల బారిన పడి ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలతో పాటు బాలయోగి గురుకులం, పాఠశాలకు చెందిన విద్యార్థినిలను జ్వరాల బారిన పడి నడవలేని దుస్థితిలో లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. నాలుగైదు రోజులుగా జ్వరాలు తీవ్రతరమై పలు విద్యార్థినిలను వాంతులు, విరేచనాలు అవుతుండడంతో శనివారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్యం కొరకు ఆయా పాఠశాలల సిబ్బంది తీసుకొచ్చారు. చాలా గ్రామాలలో జ్వరాల బారిన పడిన వారు స్థానిక ప్రథమ చికిత్స కేంద్రాలను ఆశ్రయించడంతో రక్త కణాలు తగ్గి సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొని ఉన్నది. ఇప్పటికైనా వైద్య సిబ్బంది సిబ్బంది జర్వం పట్టిన పల్లెలను గుర్తించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయమై జిల్లా వైద్య సిబ్బంది మండలంలోని క్షేత్రస్థాయి వైద్య సిబ్బందికి సూచించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



### కీళ్ల జ్వరాలు ఎక్కువై నడవలేకున్నాము..

పది రోజులుగా మా ఊర్లో ప్రతి ఇంటిలో కీళ్ల జ్వరాలు ఎక్కువైపోయి నడవలేక కట్టేల సాయంతో నడుస్తూ ఉన్నాము. ఆశా కార్యకర్త తప్ప వైద్యులు మా పల్లెకు వచ్చిన పాపాన పోలేదు. చిన్నపిల్లలు మొదలుకొని ముసలి వాళ్ల వరకు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నాము. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చూపించుకుని వేలకు వేలకు డబ్బులు ఖర్చు చేసుకుంటూ ఉన్నాము. మాకు ప్రభుత్వ వైద్యులు ఉచిత మందులు ఇచ్చి ఆదుకోవాలి.

- కత్తి నాగలక్షుమమ్మ, బిల్డింగ్ ఎస్సీ కాలనీ, మద్దిరేవుల గ్రామం. లక్కిరెడ్డిపల్లె.



### ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాను

నాలుగు రోజులుగా జ్వరం వస్తూనే ఉన్నది. మా స్కూల్‌లో మాత్రలు ఇచ్చారు. రోజు రోజుకీ ఎక్కువ ఇబ్బంది పడుతుంటే అందరితో పాటు నేను ఆసుపత్రికి వచ్చాను. జ్వరం ఎక్కువై నడవలేకున్నాను. నాతో పాటు చాలా మంది జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాము.

- అంజలి. 7వ తరగతి విద్యార్థిని కస్తూరిభా గాంధీ పాఠశాల లక్కిరెడ్డిపల్లె మండలం.



### వారం రోజులుగా కుమారుడికి జ్వరం తగ్గలేదు

వారం రోజులుగా నా కుమారుడికి జ్వరం వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తూనే ఉన్నాను. ఇక్కడ సూదులు వేయడానికి కూడా రెండు గంటలు నిలబడాల్సి వస్తుంది. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలంటే వేల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. వైద్య సిబ్బంది గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు మాత్రలు ఇవ్వాలి.

- రమణ, రెడ్డివారిపల్లె, మద్దిరేవుల గ్రామం, లక్కిరెడ్డిపల్లె మండలం.

## అరెస్టులు యాంత్రికం కారాదు

(ఏడేళ్ల లోపు శిక్షల కేసులపై సుప్రీం కోర్టు ఆదేశాలు)

**బద్వేలు లీగల్, నవంబరు 02 ప్రభాతవార్త :** ఏడేళ్ళ లోపు శిక్ష పడే కేసుల్లో నిందితులను యాంత్రికంగా అరెస్టు చేయరాదని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ విషయమై మెజిస్ట్రేట్లకు, పోలీసులకు 8 వారాల లోగా ఆదేశాలివ్వాలని, హైకోర్టులకు, వివిధ రాష్ట్రాల డీజీపీలకు కూడా గతంలో సూచించింది. నిందితులను అనవసరంగా అరెస్టు చేయకూడదన్నదే మా ఉద్దేశ్యం, ఇలాంటి అరెస్టులకు మెజిస్ట్రేట్లు యాంత్రికంగా, యధాలాపంగా ఆదేశాలు ఇవ్వరాదంటూ అప్పటి జస్టిస్ రవీంద్రభట్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎండి అస్ఫాక్ అలాం అప్పిలెంట్ (ఎస్) ఎదిరి ది స్టేట్ ఆఫ్ జార్ఖండ్ అండ్ అనదర్ రెస్పాండెంట్స్ క్రిమినల్ అప్పీల్ నెంబర్ 2207 ఆఫ్ 2023 (అరైజింగ్ ఔట్ ఆఫ్ స్పెషల్ లీవ్ పిటీషన్ (సిఆర్ఎల్ నెం.3433 ఆఫ్ 2023) కేసులో ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. వైవాహిక వివాదం కేసులో ఓ వ్యక్తికి ముందస్తు బెయిల్‌ను జార్ఖండ్ హైకోర్టు తిరస్కరించగా దాఖలైన అప్పీలుకు స్పందనగా సుప్రీం కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. సాధారణ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలి. అయితే తీవ్రమైన కేసుల్లో మాత్రం నేరం తీరును గమనించి నిర్ణయం తీసుకోవాలి అని ధర్మాసనం ఈ సందర్భంగా న్యాయ సూత్రాన్ని విడమరిచి చెప్పింది. అందువల్ల అరెస్టుల విషయంలో నోటిఫికేషన్లు, మార్గదర్శకాల రూపంలో తగు ఆదేశాలను రూపొందించాలని, నేరాలను విచారించే అన్ని దిగువ కోర్టులకు వాటిని అందజేయాలని కూడా ధర్మాసనం పేర్కొంది.

## గుంతల రోడ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లె, నవంబర్ 2 ప్రభాతవార్త :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గుంతల మయమైన రోడ్ల మరమ్మత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం రూరల్ మండలంలోని నాయనివారిపల్లెలో మిషన్ పాట్‌హోల్ ఫ్రీ ఏపి(గుంతల రహిత) ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంతల పడిన రోడ్లు మరమ్మత్తులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గుంతల మయమైన రోడ్లు మరమ్మత్తులకు గానూ ప్రభుత్వం రూ.826కోట్లు మంజూరు చేసిందన్నారు. రహదారుల మరమ్మత్తులతో ప్రమాదాల నివారణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పటిష్ట చర్యలు తీసుకొన్నారన్నారు. వాహనదారులకు సుఖప్రయాణం కల్పించడానికే గుంతలు పూడ్చుతున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వ హాయాంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారి అనేక ప్రమాదాలు జరిగేవన్నారు. వైకాపా ప్రభుత్వం గతంలో ప్రజల ప్రాణలతో చెలగాటం ఆడిందని విమర్శించారు. నియోజకవర్గంలో ఎక్కడా గుంతలు లేని రోడ్లుగా చేయడమే ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటి ఇంజనీర్, టిడిపి నాయకులు మేస్త్రీ మల్లికార్జునానాయుడు, ఆర్ఆర్‌వీధి బాబ, సురేంద్రరెడ్డి, స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవింద మాల ధరించిన ఎమ్మెల్యే ఆకేపాటి

**రాజంపేట,నవంబర్ 02,ప్రభాత వార్త :** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాధ రెడ్డి శనివారం ఆకేపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తన కుటుంభ సభ్యులతో కలసి గోవింద మాల ధరించారు. ప్రతి ఏటా డిసెంబర్ మాసంలో గోవింద మాల ధరించి అత్యంత భక్తి శ్రద్దలతో 41రోజుల పాటు నిష్టతో కలిగిన పూజలు నిర్వహించి కాలినడకన తన స్వంత గ్రామమైన ఆకేపాడు గ్రామం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వద్దకు వెళ్లడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే ఈ శనివారం 22వ పాదయాత్రకు సంబంధించి కుటుంభ సభ్యులతో కలసి గోవింద మాలను ధరించడం జరిగింది.



## మండలాన్ని అభివద్ధి పథంలో నడిపించాలి

**పీలేరు, నవంబరు 02 ప్రభాతవార్తః** మండలంలోని వివిధ స్థాయి అధికారులంతా సమిష్టి కషితో పనిచేసి మండలాన్ని అభివద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల అభివద్ధిలో ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరించాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఉదయం సమీక్ష సమావేశం జరిగింది. ఈసమావేశానికి అదికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లాగా అధికారులు నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. కొంతమంది అధికారులు వైకాపా ప్రభుత్వంలోనే ఉన్నారని, వారి ఆలోచన మానుకోవాలన్నారు. వైకాపా మీద ఇష్టం ఉన్నవారు ఇక్కడ పనిచేయలేకపోతే బదిలీచేసుకుని వెళ్లిపోవాలని తెలిపారు. అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సమస్య ఉన్నదని నా దగ్గరకు ఎవరు రాకూడదన్నారు. ఒకే సమస్యపై పలుమార్లు ఫోన్లు చేయించుకోవద్దని తెలిపారు. మండల స్థాయి అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు.ఉపాధిహామీ పథకం ద్వారా ప్రజలకు పనులు కల్పించాలని కోరారు. కెవి.పల్లె మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడానికి కషిచేస్తామన్నారు.ఈసందర్భంగా పలువురు నాయకులు ఎమ్మెల్యేను దుశ్శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు క్రాంతికుమార్, ఎంపీడీఓ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షురాలు గీతమ్మ, తెదేపా నాయకులు శివారెడ్డి, యర్రమరెడ్డి, ఎంజీవి .రమణ, నగేష్, రెడ్డెయ్య, ఇరగంరెడ్డి, చంద్ర, విశ్వనాద, తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెల్లాల పుణ్యక్షేత్రంలో కార్తీకమాసం ఆరంభపూజలు

**రాజుపాలెం,నవంబరు02,ప్రభాతవార్త.** మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శనివారం శివకేశవులకు ప్రీతికరమైన మాసం కార్తీకమాసం ఆరంభంరోజున శ్రీభీమలింగేశ్వరస్వామి, పార్వతీదేవి, శ్రీచెన్నకేశవస్వామి, శ్రీసంజీవరాయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రంవేళ వేదపండితులు ఆకాశదీపం వెలిగించి పూజలు నిర్వహించి ధ్వజస్తంభంనకు వ్రేలాడదీశారు. ఆకాశధీపం విశిష్టతను భక్తులకు వివరించారు.



### పెద్దమ్మ గుడిని, గుడి పరిసరాలను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్

**ప్రొద్దుటూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు పట్టణంలో నూతన కూరగాయలు మార్కెట్ సమీపంలో వెలసిన పెద్దమ్మ గుడి ఆవరణను శనివారం మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున పరిశీలించారు. గుడి పేరుతో మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించాడని ఫిర్యాదు వచ్చిన నేపధ్యంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆక్రమించాడని ఫిర్యాదు వచ్చిన నేపధ్యంలో సుధాకర్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు గుడిని గుడి ఆవరణలో పరిశీలించేందుకు వచ్చానని మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున తెలిపారు. పెద్దమ్మ గుడి ఆక్రమణలో నిర్మించారా లేదా అన్ని పరిశీలించి కోర్టుకు తెలపాల్సి ఉందని అన్నారు. ఆరు వారాలలోగా ఈ అంశాన్ని పరిశీలించి పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించినట్లు అన్నారు. ఇందులో ఎవరికి అన్యాయం జరగకుండా మున్సిపల్ చట్టాల మేరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.



## జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం కూటమి ప్రభుత్వానికి తగదు

**ప్రొద్దుటూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని హననం చేసే ప్రయత్నం కూటమి ప్రభుత్వానికి తగదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. శనివారం తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరిచే ప్రయత్నం ఎక్కడ చేయడం లేదని విమర్శించారు. కానీ 2019లో వైయస్ విజయమ్మ పర్యటణలో ఆమె కారు టైర్లు ఊడిపోయి ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రమాదాన్ని సృష్టించి కుట్ర చేసింది జగన్ అని తన సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారానికి దిగడం దుర్మార్గం అన్నారు. ఏ కొడుకు అయినా తన తల్లిని చంపుకునేంత పరిస్థితి ప్రపంచంలో లేదన్నారు. వైయస్ జగన్ కుటుంబంలో జరగరానికి ఏది జరిగినా జగన్ కుట్ర చేశారని కొన్ని మీడియా సంస్థలకే చెల్లిందన్నారు. ఇటివల వైఎస్ విజయమ్మ తన కుటుంబ ఆస్థులపై వస్తున్న వివాదాలను సెలవిచ్చేందుకు ఒక ప్రకటన చేశారన్నారు. మా కుటుంబ ఆస్థుల గురించి మా పిల్లలే పరిష్కరించుకుంటారని ఇందులో ఏ రాజకీయ పార్టీ జోక్యం సరికాదని చెప్పిన మాటను ఆయన గుర్తుచేశారు. అందుకు కట్టుబడి వైసిపి నాయకులంతా మాట్లాడకుంటా ఉన్నామని కానీ కూటమి పార్టీ నాయకులు పదేపదే జగన్ కుటుంబ వ్యవహారాలపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇటివల వైఎస్ షర్మిలమ్మకు రక్షణ కల్పిస్తామన్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు కావస్తున్న మహిళలకు, అమ్మాయిలకు, పిల్లలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం షర్మిలమ్మకు, పిల్లలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం షర్మిలమ్మకు రక్షణ కల్పిస్తాం అని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. రాష్ట్రంలో మహిళలపై మరియు పిల్లలపై జరిగిన అఘాయిత్యాలను ఆయన వివరించారు. వైయస్ జగన్ కుటుంబంపై వ్యాఖ్యలు చేసే ముందు కూటమి నాయకుల కుటుంబాల చరిత్ర గుర్తు చేసుకోవాలని సూచించారు. చంద్రబాబు తన కుటుంబ సభ్యులు ఎవరో చెల్లెళ్లు, తమ్ముళ్ల పరిస్థితి ఏమిటనేది ప్రజలకు తెలియకపోవడం విడ్డూరం అన్నారు. చంద్రబాబు ఆస్థులు విశయంలో కుటుంబ సభ్యులకు న్యాయంగానే పంచారా అని స్పష్టం చేయాలన్నారు. గతంలో పవన్‌కళ్యాణ్ సోదరుడు చిరంజీవి కూతురు ప్రేమ వివాహం చేసుకున్ననేపధ్యంలో తన బాబాయ్ పవన్‌కళ్యాణ్ వైపు నుంచి ప్రమాదం ఉందని మీడియా ముఖ్యంగా ఫిర్యాదు చేసిన సంగతి ఆయన దృష్టి చేశారు. ఈ నాయకుల రాష్ట్రంలో మహిళలకు పిల్లలకు రక్షణ కల్పించేది అని మండిపడ్డారు. ఇకనైనా జగన్ జగన్ కుటుంబం వ్యవహారాలపై తప్పుడు వ్యాఖ్యలు చేయడం మాని ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేసే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.



## కార్తీక శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు

**గోపవరం, నవంబర్ 2 (ప్రభాతవార్త):** మండలంలోని వల్లెలవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు లక్ష్మినరసింహస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం ప్రారంభం శనివారం సందర్భంగా ఆలయపూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామునుంచే భక్తులు వచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా తులసి ఆకుల అలంకారం నిర్వహించడం జరిగింది. అలాగే భక్తులు మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న తమ మనసుకు చాలా మనశ్శాంతిగా ఉండడంతో పాటు పాడిపంటలు, అలాగే అనుకున్న ఫలితాలు వస్తున్నాయని పలువురు భక్తులు పేర్కొన్నారు. అనంరతం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సదరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈవో గుర్రంపాటి రామచంద్రారెడ్డి, ధర్మపత్ని లక్ష్మిదేవిలు సహకరించారు.





### ఆరాధన ఉత్సవాల సంధర్భంగా మోహినీ భస్మాసుర నాటకం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:** స్థానిక గీతాశ్రమం వీధిలో ఉన్న ఎరుకలయ్య ఆశ్రమం నందు జరుగుతున్న నామా ఏకరసానందగిరి స్వామి, కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో భాగంగా శనివారం ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ మూల విరాట్టులకు నిత్య పూజలు, గీతా పారాయణం, అర్చన, కుంకుమార్చణ, ప్రసాత వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మోహిణి భస్మాసుర నాటకం నిర్వహించారు. ఈ సంధభ్భంగా పెద్దఎత్తున భక్తులు, స్థానిక ప్రజలు ఆరాధనోత్సవాలలో భాగస్వాములయ్యారు.



## 5న విజయవాడలో పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



**రాయచోటి, నవంబరు 2, ప్రభాతవార్త:** శాస్త్రీయ విద్య సమసమాజ స్థాపన వంటి ఉన్నతమైన ఆశయాల కోసం ఏర్పడి అందరికీ సమానం విద్య కోసం పోరాడుతున్న ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయవాడ నగరంలో అర్థ శతాబ్ది ఉత్సవాలు ఎంబీబీకే భవన్‌లో జరుగుతున్నాయని విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణం మాసాపేటలో గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ అన్నమయ్య జల్లా నాయకులు మహబూబ్ బాషా, రెడ్డి ప్రసాద్, గణేష్, శివసాయి, సాజిద్, రవీంద్ర, భాస్కర్, సుబ్రమణ్యం, సుబ్బరాయుడు, అంజి, శివకేశవ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ సర్వేపై సెక్రటరీలకు శిక్షణ

**బద్వేలు అర్బన్, నవంబర్ 2 (ప్రభాతవార్త):** బద్వేలు పురపాలక సంఘంలో స్కిల్ సర్వేపై మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సెక్రటరీలకు శిక్షణ ఇచ్చారు. ఇందులో భాగంగా మాస్టర్ ట్రైనర్ సుబ్బరాయుడు, గౌతమ్‌రెడ్డిల ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా మొదటగా మంగళగిరిలో పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించడం జరిగిందని, అలాగే బద్వేలులో కూడా దీనిపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో బాగంగా ఇంటింటికి తిరిగి 15 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగులను,స్కిల్స్ గురించి యాప్‌లో నమోదు చేసి అందుకనుగుణంగా ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణద్వారా ప్రతి నెలా మండల స్థాయిలో జాబ్ మేళాను నిర్వహించి నిరుద్యోగ నిర్మూలనకు కృషిచేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ ఈ సర్వేకు సహకరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

**ప్రొద్దుటూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధభ్భంగా సుమారు 1000మంది ప్రజలు అన్నదానంలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయులని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ఆయన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ 250మందితో మొదలై నేడు 1000మంది దాకా నిరాశ్రయులకు, పాదాచారులకు, ప్రయాణీకులకు, నిరుపేద ప్రజలకు భోజన దుస్థితి కల్పించడం తనకు సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ ఎస్ఐ ధనుంజయ్, చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ, బోడెం ప్రసాద్, బంగిశివ, నల్లం రవిశంకర్, రామచంద్ర రాజు, రామయ్య గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు, జయచంద్ర,యేసునాధ రెడ్డి, ఈశ్వర రెడ్డి పాల్గొన్నారు.

### రేపటి నుంచి ముక్తి రామేశ్వరంలో కార్తీక మాస పూజలు

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 02, ప్రభాతవార్త:** పట్టణంలోని పెన్నానది తీరాన ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి కార్తీక మహోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మెన్ మార్తల రాజారెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. 4వ తేది, 11వ తేది, 18వ తేది, 25వ నాలుగు సోమవారాలు ప్రత్యేక పూజలు, 10వ తేది అన్నాభిషేకం, 13వ తేది తెప్పోత్సవం, 15వ తేది జ్వాలాతోరణం, మహా చండి హోమం, 24వ తేది లక్షార్చన, చివరి సోమవారం తిరుణాల నిర్వహిస్తున్నామని వివరించారు. భక్తులు పాల్గొని స్వామి వారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## బద్వేలు సీఎస్ఐ చర్చిలో పరిశుద్ధాత్మల పండుగ

**బద్వేలు అర్బన్, నవంబర్ 2 (ప్రభాతవార్త):** పట్టనంలోని సీఎస్ఐ పరిశుద్ద పౌలు దేవాలయంలో శనివారం పరిశుద్ధ ఆత్మల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవ.జి.డబ్ల్యూ స్వరాజ్ జీన్ మాట్లాడుతూ ఈ సమాధుల పండుగ ఆవశ్యకతను వివరించారు. మానవ పాప పరిహారార్థం ఏసుక్రిస్తు మానవునిగా జన్మించి ఇక్కడ అనేక అద్భుత కార్యక్రమాలను చేశారన్నారు. ఆయన రెండవ రాక సమీపంలో ఉందని ఆయన ప్రభావంతో సమాధులలో ఉన్న వారు పరలోకము చేరుతారన్నారు. కావున ప్రతి ఒక్కరూ తోటివారికి సహకరించి దైవకృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎడ్వర్డ్ , గౌరవ ట్రెజరర్ సునీల్‌కుమార్, సిరంగి దేవానందం, నాగదాసరి ప్రసన్న జ్యోతి, సుజాత సీఎస్ఐ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ నూతన భవంతులు ప్రారంభం

**బ్రహ్మంగారిమఠం , నవంబర్ 2 (ప్రభాతవార్త):** బి.మఠంలో వీరబ్రహ్మేంద్ర స్వామి నివాస గృహ వీధిలో కుల మతాలకు అతీతంగా అనంతపురంలో ఉండే అడ్వకేట్ పేరుసోముల గురుప్రసాద్ కొంత మంది పెద్దల సహకారంతో శ్రీ విశ్వకర్మ భవనంలో శనివారం నూతన గది సముదాయాన్ని స్వామివారి 8వ తరం మునిమనవడు వెంకటాద్రి స్వాముల వారు ,ఈశ్వరిదేవి, మఠాధిపతులు వీరశివకుమార్ స్వామి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ధృఢ సంకల్పంతో అందరికీ అన్నదానం, వసతి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా గురుప్రసాద్‌కు స్వామివార్ల ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ విశ్వకర్మ భవన్ మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతుల కుమారులు దత్తాత్రేయ స్వామి తదితరులు తెలిపారు.

## గుంతలు పూడ్చే కార్యక్రమం మొదలు



**దువ్వూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బుక్కాయపల్లె, నేలటూరు రోడ్డులో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ఆర్అండ్‌బి అధికారులు శనివారం చేపట్టారు. ఇందులో భాగంగా ఈ రోడ్డుకు సుమారు 3లక్షల 60వేల రూపాయలు కేటాయించడంతో అధికారులు తారు రోడ్డుకు గుంతలు ఏర్పడిన చోట వాటిని పూడ్చేందుకు సిద్దం అయ్యారు. అందులో భాగంగా నేలటూరు గ్రామం వద్ద నుండి ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ శివశంకర్, ఏఈ రామకృష్ణరెడ్డి, సర్పంచ్ రవీంద్రా రెడ్డిలు పాల్గొన్నారు.





